ప్రజాశక్తి
శనివారం 17 ఫిబ్రవరి 2024 5
అనంతపురం





ముఖ్యమంత్రిపర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

భగ్గుమన్న కార్మిక, కర్షకలోకం

కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై నిరసనాగ్రహం పెల్లుబికింది. కేంద్రం తీరుపై కార్మికులు, కర్షకులు భగ్గుమన్నారు. సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. చిన్నా, పెద్ద, ఉద్యోగి, నిరుద్యోగి, కార్మికుడు, కర్షకుడు అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమబాట పట్టారు. హక్కుల సాధనే లక్ష్యంగా సమ్మె ముంగిట జనమంతా నిలిచారు. నిరసనలు, నినాదాలు, ర్యాలీలతో జిల్లా దద్దరిల్లింది. ప్రజలు, కార్మికులు, సంఘటితంగా సమ్మెలో పాల్గొని ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వానికి సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ద్వారా నిరసనను తెలియజేశారు.



అనంతపురం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు



- ◆ జిల్లాలో సార్వత్రిక సమ్మె-గ్రామీణ బంద్ విజయవంతం
- ◆ అన్ని ప్రాంతాల్లోనూ నిరసన ర్యాలీలు
- ◆ బిజెపి విధానాలపై పెల్లుబికిన ప్రజాగ్రహం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ జిల్లా వ్యాప్తంగా కొనసాగింది. కార్మిక, ప్రజాసంఘాలతో పాటు వామపక్షాలు బంద్‌లో పాల్గొన్నాయి. ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె జిల్లాలో విజయవంతం అయ్యింది. అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగాయి. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఎఐఎఫ్‌టియున్యూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో స్కీం వర్కర్లు, బిఎస్ఎన్ఎల్, తదితర ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పని చేసే కాంట్రాక్టు కార్మికులు అన్ని కార్యాలయాల నుంచి సమ్మెలో పాల్గొన్నారు. వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేలా తీసుకొచ్చిన నల్లచట్టాల అమలుకు దొడ్డదారిన ప్రయత్నిస్తున్న బిజెపి ఆ విధానాలను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని నినాదాలు చేశారు.

జిల్లాలో సమ్మె వార్తలు, ఫొటోలు 6లో



శింగనమలలో ఎండ్లబండి వస్తున్న రైతుసంఘం నాయకులు

ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఈ నెల 18న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు రాప్తాడు వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ స్థలంలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ కేకెఎన్.అన్బురాజన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. హెలీప్యాడ్ స్థలంలో బ్యారికేడింగ్ ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.వెంకటేష్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కనీవిని ఎరుగని రీతిలో సిద్ధం సభ

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాప్తాడులో ఈ నెల 18వ తేదీన సిద్ధం సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు సిద్ధం సభ ఏర్పాట్లను వైసిపి జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా సిద్ధం సభను రాప్తాడులో నిర్వహించబోతున్నామన్నారు. ఎన్నికల పోరాటానికి సంసిద్ధం అనేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కిరణ్‌కుమార్ రెడ్డి, రఘువీరా రెడ్డి లాంటి ముఠాలు కాంగ్రెస్‌లో చాలా ఉన్నాయన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డికి మడుగులు వత్తి, ఆయన చనిపోయాక వైఎస్.జగన్‌పై విరుచుకుపడిన వ్యక్తులు వీరన్నారు. రఘువీరా తమ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఉండి, కనీసం తన నియోజకవర్గంలో ఒక్కసారి కూడా పర్యటించలేదన్నారు. తాను హత్యలను ప్రోత్సహించానని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలియజేశారు. పుట్టపర్తి సాయిబాబా చనిపోతే ఆయన పార్థివ దేహాన్ని తరలించకుండా డబ్బుల మూటలు సర్దుకున్న వ్యక్తి రఘువీరా అన్నారు. రఘువీరా రెడ్డి ఒక పొలిటికల్ బ్రోకర్ అన్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి లక్షల కోట్లు అప్పులు చేసి చెప్పుకోదగ్గ పథకం ఏ ఒక్కటీ ప్రజలకు అందించలేదన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన ఏమి చేశారో కూడా చెప్పుకునే దిక్కు లేదన్నారు. తనపై ఈసీకి ఫిర్యాదు చేయడం వల్ల నష్టం ఏమీలేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కుప్పంలో గెలవలేరన్నారు.

ఆ ఇద్దరు మెత్తబడుతున్నారా .?

◆ పెద్దిరెడ్డితో సిద్ధారెడ్డి మంతనాలు ◆ అధిష్టానం టచ్‌లో ఉందని కాపు ప్రకటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి




పివి.సిద్ధారెడ్డి



కాపు రామచంద్రారెడ్డి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్టు దక్కలేదని అలకబూనిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు మెత్తబడుతున్నట్టు కనిపిస్తోంది. మొన్నటి వరకు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పెద్దిరెడ్డిని కలవకుండా దూరందూరం ఉంటూ వచ్చిన ఆ ఇద్దరు ఇప్పుడు వైసిపి ముఖ్య నేతలకు టచ్‌లోకి వెళ్తున్నారు. కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి శుక్రవారం నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలవడం చర్చనీయాంశమవుతోంది. ఆయనతోపాటు అసంతృప్తి నేతలుగానున్న ఇస్మాయిల్ కూడా పెద్దిరెడ్డిని కలిశారు. అంతకు మునుపు ఈ నేతలను కలసి బుజ్జగించేందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రయత్నించి నప్పటికీ అందుబాటులో లేకుండావెళ్లోయారు. దీంతో సిద్ధారెడ్డి పార్టీకి దూరమవుతున్నారా అన్న చర్చ అప్పట్లో నడిచింది. ఇప్పుడు ఉన్నట్టుండి పెద్దిరెడ్డి ముందుకు అసంతృప్తి నేతలంతా కలవడం చూస్తే అలక వీడినట్టు కనిపిస్తోంది. దీనికి కొన్ని ఆర్థికపరమైన కారణాలూ లేకపోలేదన్న అభిప్రాయం వైసిపి వర్గాల నుంచే వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యేనున్న సమయంలోనే పెద్దఎత్తున ప్రభుత్వ వర్కులు చేసినట్టు తెలుస్తోంది. కోట్లాది రూపాయల బిల్లులు రావాల్సి ఉన్నట్టు తెలుస్తోంది. పార్టీని ఇప్పట్లో వీడితే బిల్లులు ఏమవుతాయోనన్న గుబులుతో తిరిగి వెనుకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా ఇదే బాటలో పయనిస్తున్నట్టు కనిపిస్తోంది. అధిష్టానం టచ్‌లో ఉందని ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతకరించుకుంది. కొత్త సమన్వయ కర్తను నియమించిన సమయంలో అధిష్టానంపై తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. తాడేపల్లికి సెల్యూట్ అని సెల్యూట్ చేసి మరీ వచ్చారు. అనంతరం కూడా తాను స్వతంత్రంగానే రాయదుర్గం, కళ్యాణదుర్గం పోటీ చేస్తామని కూడా ప్రకటించారు. అంతేకాకుండా స్థానిక వైసిపి నాయకులతోపాటు, కొత్త సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డితో పలుమార్లు బాహాటంగానే విమర్శలు చేస్తూ వస్తున్నారు. మరోవైపు అధిష్టానంతో టచ్‌లో ఉందని, అవకాశం లభిస్తే వెళ్లి కలుస్తానని కూడా ప్రకటించారు. దీన్ని బట్టి తిరిగి ఆయన వైసిపిలోకే వెలుతారన్న చర్చ నడుస్తోంది. ఈ రకంగా తిరుగుబాటు బావుట ఎగరేస్తారనుకున్న నేతలిద్దరూ పాత గూటి వైపే అడుగులేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అసంతృప్తులుగానున్న ఈ ఇద్దరు నేతలు అలకవీడితే వైసిపిలో అసంతృప్తులు దాదాపుగా లేనట్టుగానే అవుతుంది. ఇప్పటి వరకు ప్రకటించిన కొత్త సమన్వయకర్తల్లో పూర్తిగా టిక్కెట్టు లేకుండా ఉన్నది నాలుగు స్థానాలు మాత్రమే అందులో కదిరి, రాయదుర్గం ఒక్కటే అసంతృప్తితోనున్నది. మార్పు జరిగిన శింగనమల, మడకశిరలో అసంతృప్తులున్నా సిట్టింగ్ మాత్రం పార్టీ వెంటనే ఉంటూ వచ్చారు. వైసిపిలో క్రమక్రమంగా అన్నీ సెట్ అవుతూ వస్తున్నాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎక్కడైనా అసంతృప్తులున్నా అన్నింటినీ సెట్ చేస్తున్నారు. అలకబూనిన నేతలతో ప్రత్యేకంగా చర్చించి దారిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే రకంగా హిందూపురంలో నాలుగు రోజులు అక్కడే మకాం వేసి చాలా వరకు సెట్ చేసారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

విధి నిర్వహణలో 'వెలుగు' తీరే వేరయా..!





శుక్రవారం నాడు ఉదయం 11 గంటల సమయంలో అధికారులు సిబ్బంది లేక వెలుగు కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

- ◆ కార్యాలయానికి నామమాత్రపు హాజరు
- ◆ స్వీపర్ మినహా ఏ ఒక్కరూ కనిపించని పరిస్థితి
- ◆ ఆత్మకూరు వెలుగు సిబ్బందిపై తీవ్ర విమర్శలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సొంత మండలం ఆత్మకూరు మండలంలో వెలుగు సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కార్యాలయంలో సిబ్బంది ఎవరు ఉన్నారో.. ఏ విధులు నిర్వహిస్తున్నారో కూడా అర్థం కాని పరిస్థితి అక్కడ కన్పిస్తోంది. కార్యాలయంలోకి వెళ్తే అధికారులు, సిబ్బంది ఏ ఒక్కరూ కన్పించరు. సమయ పాలన లేకుండా వారు విధులకు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం నాడు ఉదయం 11 గంటలైనా ఒక స్వీపర్ మినహా వెలుగు ఏపీఎం కానీ, సిబ్బంది కానీ ఎవరూ కార్యాలయంలో కన్పించలేదు. ఈ కార్యాలయంలో ఏదైనా పని నిమిత్తం వెళ్లే వారికి ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి.

ఆత్మకూరు మండలంలోని వెలుగు కార్యాలయం ఊరికి దూరంగా ఇందిరమ్మ కాలనీలో ఉంది. ఊరికి దూరంగా ఉండడంతో అక్కడ సిబ్బంది ఎప్పుడు వచ్చినా.. ఎప్పుడు వెళ్లినా పట్టించుకునే ఉన్నతాధికారులు కరువయ్యారు. వెలుగు కార్యాలయం పరిధిలో ఆత్మకూరు, పంపనూరు, సనప క్లస్టర్ గ్రామాలు ఉన్నాయి. క్లస్టర్‌కు ఒక్కొక్క సిసి ప్రకారం నలుగురు సీసీలు, సీసీల కింద ఒక్కొక్క గ్రామ సంఘానికి ఒక్కో యానిమేటర్ ఉన్నారు. ఆత్మకూరు కావేరి మండల సమైక్యలో 37 గ్రామ సంఘాలు ఉన్నాయి. అందులో దాదాపు 35 మంది యానిమేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. సంఘాల బలోపేతంపై వెలుగు సిబ్బంది దృష్టి సారించకపోవడంతో గ్రామ సంఘాల బలహీన పడుతున్నాయనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం మహిళా అభివద్ధి కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో మండల సమైక్య ఎపిఎం, సంబంధిత సీసీలు పూర్తిగా విఫలమవుతున్నారనే వాదనలు ఉన్నాయి. ఏదైనా కార్యక్రమం జరిగితే కనీసం పత్రికా విలేకరులకు కూడా సమాచారం ఇవ్వని పరిస్థితి ఈ కార్యాలయంలో ఉంది. గోప్యంగా సమావేశాలను నిర్వహిస్తుండడంపై అనేక విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కార్యాలయం పరిధిలో పలు గ్రామ సంఘాల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలూ ఉన్నాయి. ఇలా ఆత్మకూరు మండల కావేరి వెలుగు సమైక్యలో అధికారులు, సిబ్బంది అటు పాలకులు, ఇటు జిల్లా అధికారుల కళ్లుగప్పి విధులను నామమాత్రంగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆత్మకూరు వెలుగు కార్యాలయంపై దృష్టి సారించి అక్కడి సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మహిళా సంఘం సభ్యులు కోరుతున్నారు.

వైసిపిని ఓడిస్తేనే రాజ్యాంగ విలువల పరిరక్షణ

'దళిత గర్జన'లో కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఘోరంగా ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగ ధర్మాలు, విలువలను రక్షించు కోగలమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 'దళిత గర్జన' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజుతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.మంజునాథ్‌గౌడ్, దళిత నాయకులతో కలిసి అక్కడి నుంచి షాదిమహల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ 'దళిత గర్జన' సభ నిర్వహించారు. నియోజకవర్గంలోని 1,129 దళిత కుటుంబాలకు టిడిపి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాలవ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారనడానికి వీరి చేరికే ఉదాహరణ అన్నారు. జగన్ నిరంకుశ పాలనలో దళితులపై వరుస దాడులు జరిగాయన్నారు. 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. అహంకార మదంతో 'అంబేద్కర్ విదేశీ విద్య' పేరును మార్చారని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాల అండతో 50 వేల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. 165 స్థానాలకు తగ్గకుండా టిడిపి-జనసేన కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతు, హనుమంతరెడ్డి, లాలెప్ప, నాయకులు ఆనంద్, రాజు, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరానికి పూర్తిస్థాయిలో తాగునీరు

పిఎబిఆర్‌లో ఒక మోటారుకు మరమ్మతులు-మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరానికి పూర్తిస్థాయిలో తాగునీరు అందిచేందుకు కృషి చేస్తున్నామని మేయర్ మహమ్మద్‌వసీం తెలిపారు. పీఏబీఆర్ డ్యామ్‌లో చెడిపోయిన మూడు మోటార్లలో ఒకదానికి గురువారం రాత్రి మరమ్మతు చేయించారు. శుక్రవారం ఉదయం నుంచి రెండు మోటార్లతో రా వాటర్‌ను ముద్దులాపురం ఫిల్టరేషన్ ప్లాంటుకు పంపింగ్ చేశారు. నీటి పంపింగ్‌ను మేయర్‌తోపాటు కమిషనర్ మేఘస్వరూప్, డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురానికి పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయనున్నామన్నారు. మరో మోటార్‌కు కూడా మరమ్మతులను ప్రారంభించామన్నారు. మరో అధునాతన మోటారును కొనుగోలు చేయడానికి త్వరలోనే టెండర్లు పిలవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. రాబోవు రోజుల్లో ఏ విధమైన సమస్య లేకుండా తాగునీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ రామ్మోహన్‌రెడ్డి చంద్రశేఖర్, డిఇ చంద్రశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ బాబావలి, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపితోనే భవిష్యత్తు : మాజీ ఎమ్మెల్యే జెసి

పెద్దపప్పూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే పిల్లలకు భవిష్యత్తు అని మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. యువ చైతన్య యాత్ర శుక్రవారం మండలం పరిధిలోని కొట్టాలపల్లి, అత్తిరాలదిన్నె, పసులూరు, బొందలదిన్నె, గార్లదిన్నె, పెద్ద యక్కులూరు, తిరక్కపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశాన్ని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాగా మండలంలోని బొందలదిన్నె గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, పసులూరు సర్పంచి శ్రీనివాస్‌నాయుడు, నారాయణరెడ్డి, తురకపల్లె సంజీవరెడ్డి, అశిత్‌రెడ్డి, చాగల్లు శంకర, కుసుమారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముచ్చుకోట విష్ణువర్ధన్‌రెడ్డి, తురకపల్లి కొండారెడ్డి, ముచ్చుకోట నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

రాయదుర్గం : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం సరుకులు రవాణా చేసే వాహ నాల డ్రైవర్లకు రవాణా శాఖ రాయదుర్గం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవిఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ వాహనాల్లో పరిమితికి మించి బరువును తరలించరాదన్నారు. అతిక్రమిస్తే జరిమానాతో పాటు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గూడ్స్ వాహనంలో నిషేధిత, ప్రమాదకర వస్తువులు, మనుషులను రవాణా చేయవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, పర్మిట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్, టాక్స్ ఇతర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

18న 'సిద్ధం' సభను విజయవంతం చేయండి

రాయదుర్గం : ఈ నెల 18వ తేదీ రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సిఎం జగన్ 'సిద్ధం' సభను జయ ప్రదం చేయాలని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 49 అసెంబ్లీ నియోజకవ ర్గాల నుంచి 10 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తం గా 10వేల మంది హాజరయ్యేలా 200 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు వచ్చి న ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు బస్సుల్లోనే ఆహారం, తాగునీరు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో జడ్పిటిసి మల్లికార్జున, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, గుమ్మఘట్ట, డి.హీరేహాల్ మండలాల కన్వీనర్లు గౌని లక్ష్మీకాంతరెడ్డి, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

పద్మశాలీయుల అభివృద్ధికి దోహదపడాలి

అనంతపురం : పద్మశాలీయులు ఐక్యతను పెంపొందించుకుని అభివృద్ధికి దోహదపడాలని పద్మశాలీయ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని తపోవనం కూడలిలో ఉన్న పద్మశాలి కళ్యాణమండపంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రావతి, భావనరుషి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుటుంబంలో ఉద్యోగ విరమణ చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పొడరాల రవీంద్ర, జిల్లా అధ్యక్షులు జింకా సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సేపూరి శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు వగ్గా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన జగన్

గుత్తి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ విస్మరించారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్ అన్నారు. మండలంలోని పెద్దోడి, అనగానిదొడ్డి గ్రామాల్లో శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటశివుడుయాదవ్ మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన అనంతరం జగన్ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తెలుగు యువత నాయకుడు కరిడికొండ సుధాకర్ నాయుడు, మాజీ సర్పంచ్ సుంకన్న, నాయకులు రంగారెడ్డి, వెంకటశివుడు, కెవి. రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల పాలన ఆదర్శం

జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి- అనంతపురం



శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎస్‌కెయు విసి, తదితరులు

ప్రజా సంక్షేమం, మతసామరస్యానికి అహర్నిశలూ పాటుబడిన శ్రీకృష్ణదేవరాయల పాలన ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. శ్రీకష్ణదేవరాయల 553వ జయంత్యుత్సవాలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతపురంతో పాటు వివిధ ప్రాంతాల్లో కృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్‌కెయులో ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రధానాచార్యులు ఏ.కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.హుస్సేన్ రెడ్డి, ప్రధానవక్తగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ శ్రీకష్ణదేవరాయల పరిపాలన వైభవం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మతసామరస్యం కోసం ఆయన కషి చేశారన్నారు. విసి హుస్సేన్ రెడ్డి తదితరులు రాయల వైభవాన్ని తెలియజేశారు. వారి ప్రాభవాన్ని కొనియాడారు, అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎంవి.లక్ష్మయ్య, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ చాగంటి రామిరెడ్డితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సాయివిజ్ఞాన్ లో రథసప్తమి వేడుకలు



వ్యాయామం చేస్తున్న విద్యార్థులు

అనంతపురం : నగరంలోని మూడో రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో శుక్రవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



బుక్కరాయసముద్రం బంద్‌లో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

మోడీ పాలనలో దేశం నాశనం

బిజెపిని గద్దె దింపుదాం-హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాల్సిందే..

జిల్లావ్యాప్తంగా సమ్మె, బంద్ విజయవంతం-బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద నిరసన



పుట్లూరులో జాతీయరహదారిపై రాస్తారోకో చేస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్మికుల, కర్షకుల, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేస్తున్నారని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ జిల్లాలో విజయవంతం అయ్యింది. ఇందులో భాగంగా అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ మైదానం నుంచి ఎన్టీఆర్ సర్కిల్, శ్రీకంఠం, రాజు, సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ 30 నిమిషాలపాటు రోడ్డుమీద బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసితో పాటు వివిధ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బాల రంగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఇంద్ర ప్రభాకర్ రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్‌టియు యేసురత్నం తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పాలనసాగిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తోందని విమర్శించారు. రైతులకు నష్టదాయకంగా ఉన్న నల్ల చట్టాలు రద్దు చేయాలని అన్నదాతలు ఆందోళన చేస్తున్నా బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల ఆందోళనలను పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షాలు బిజెపికి భయపడి మౌనంగా ఉన్నాయన్నారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీకి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో కార్మికులు, కర్షకులు, ప్రజలు ఐక్యమత్యంగా పోరాడి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఇదే నినాదంతో ఐక్యపోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, (గ్రానైట్ ఆటో డ్రైవర్స్) యూనియన్ నాయకులు ఎర్రి స్వామిరెడ్డి, వీరయ్య, అంబులెన్స్ డ్రైవర్ యూనియన్ నాయకులు జిలాన్, రమేష్, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్వి.నాయుడు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, భగత్ సింగ్ ఆటో కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్టీఆర్ శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రామాంజనేయులు, చిమల ప్రకాష్ రెడ్డి, లతీఫ్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనమ్మ, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జగదీష్ నాయుడు, మహేష్, భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు ఆదినారాయణ, ఇర్ఫాన్, నాగరాజు, శివప్రసాద్, మురళి, రామలింగారెడ్డి, ఉమాగౌడ్, హమాలీ యూనియన్ నాయకులు రామదాసు, మధు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలో సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త గ్రామీణ బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఢిల్లీ నగరంలో రైతులు చేస్తున్న ఆందోళనను నిర్వీర్యం చేయడానికి మోడీ ప్రభుత్వం రోడ్డుమీద ఇనుప మేకులను దించడం, డ్రోన్‌ల ద్వారా బాష్పవాయువు గోళాలను ప్రయోగించటం, నీటి ఫిరంగులతో దాడులు చేయడం దారుణమన్నారు. అంతేకాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపద, రవాణా, బ్యాంకులు, ఎల్ఐసీ తదితర సంస్థలన్నిటిని ఆదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పజెబుతోందన్నారు. ఆయా విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, రైతుసంఘం మండల నాయకులు టి.సంజీవరెడ్డి, మండల కార్యదర్శి ఎ.నాగలింగమయ్య, పుల్లయ్య, భగత్‌సింగ్ ఆటో యూనియన్ నాయకులు రాము, ప్రసాద్, ముని, సూర్యనారాయణ, కార్మిక సంఘం నాయకులు అంకాలు, పెద్ద వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వామపక్షాలు, రైతుసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన సమ్మె మండలంలో విజయవంతమైంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తరిమెలలో ఎద్దుల బండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, సిపిఐ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, 200 రోజులు పని కల్పించి రూ.600 వేతనం వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం సహాయ అధ్యక్షులు సుంకన్న, కొండారెడ్డి, శ్రీనివాసులు, వ్య.కా.సం నాయకులు సుంకన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్యప్రకాష్, నాయకులు ఎర్రిస్వామి, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, కుళ్లాయప్ప, నాగేంద్ర, కుళ్లాయప్ప, వెంకటనారాయణ, ధన, ఆంజనేయులు, మేకల పెద్దన్న, ఓబిరెడ్డి, రమేష్, బాషా, సిపిఐ, రైతు సంఘాల నాయకులు మధు, బయన్న, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ప్రధాని మోడీ కర్షక కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, ఎఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం గుత్తిలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె-గ్రామీణ బంద్ విజయవంతమైంది. ఇందులో భాగంగా పట్టణంలోని గాంధీ కూడలి నుంచి రాజీవ్ గాంధీ సర్కిల్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక, కెయుపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు,నాయకులు రమేష్. పూలమాబు, వెంకటరాముడు, రాజు యాదవ్, ఏఐటీయూసీ నాయకులు నజీర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టం డ్రైవర్లకు శాపంగా మారిందని వెంటనే చట్టాన్ని రద్దుచేయాలని బీపీసీఎల్, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్.రామకృష్ణ, గోపాల్ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా పట్టణ శివార్లలోని బీపీసీఎల్ డిపో వద్ద శుక్రవారం బీపీసీఎల్, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ హెచ్పీసీఎల్ ఐఓసీఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు నాగరాజు, శంకరయ్య, నారాయణ, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : సార్వత్రిక సమ్మెలో భాగంగా శుక్రవారం గుంతకల్లులో వామపక్ష పార్టీలు, అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి నుంచి ఎన్టిఆర్ కూడలి వరకూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, సిఐటియు, ఎఐటియూసి ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతా పథకాన్ని ప్రారంభించాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు డి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతీప్రసాద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు సురేష్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, కె.నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు



గుత్తిలో నిరసన తెలుపుతున్న ఆయిల్స్ ట్రాంకర్ల యజమానులు, డ్రైవర్లు

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద తాడిపత్రి - నంద్యాల ప్రధాన రహదారిపై సిపిఎం, పలు ప్రజా సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శ్రమజీవులు హక్కుల కోసం గ్రామీణ బంద్ చేసినట్లు తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేసి రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని, పంటల బీమా అందించాలని, రైతులు తీసుకున్న రుణాలను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని, విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని స్మార్ట్ మీటర్లు బిగింపును నిలుపుదల చేయాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు, సిపిఐ, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : వామపక్షాలు, రైతుసంఘా ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, రైతుసంఘం మండల కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, సిపిఎం మండల సహాయ కార్యదర్శి మద్దిలేటి, నాయకులు కృష్ణ, నారాయణ, రంగస్వామి, ఆదినారాయణ, హరిగోపాల్, నాగరాజు, శివ, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఇందులో భాగంగా సిఐటియు జిల్లా సభ్యులు అచ్యుత్ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని టీ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వన్నూరుస్వామి, శివ, తిమ్మప్ప, ప్రకాష్, వెంకటేష్, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుంచి సంత మార్కెట్ వరకూ ర్యాలీగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు అనిమిరెడ్డి, రహీం, గజ్జల దస్తగిరి, నాగరాజు, ఎర్రగుడి రాముడు, బాబా ఫక్రుద్దీన్, కల్లూరు చౌడప్ప, సూర్యనారాయణ రెడ్డి, అస్సలాం బాషా, ఎర్రిస్వామి, నాగభూషణ, ఓబులయ్య, సురేష్, సుధాకర్, ముత్యాలు, ఈశ్వరయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తూ వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదను, రవాణా, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థలన్నిటినీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని వామపక్షాల నాయకులు విమర్శించారు. వామపక్షాలు, రైతుసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మె శుక్రవారం మండల కేంద్రంలో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కుళ్లాయప్ప, గంగాధర్, మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం మండలంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఇందులో భాగంగా సిపిఎం, ప్రజాసంఘా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వమించి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి రామయ్య, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి, మధ్యాహ్న భోజన పథకం జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, ఐద్వా మండల కార్యదర్శి కృష్ణవేణి, అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ, అంగన్వాడీ యూనియన్ మండల కార్యదర్శి విజయలక్ష్మి, వెంకటమ్మ, పంచాయతీ కార్మికులు లక్ష్మీదేవి, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : వామపక్షాలు, రైతుసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి బోగాతి రామేశ్వర్‌రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి టి.రామకృష్ణ, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

పుట్లూరు : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వామపక్షాలు, రైతుసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన సమ్మె మండలంలో విజయవంతమైంది. ఇందులో భాగంగా వామపక్షాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను బంద్ చేయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరి, వెంకటచౌదరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, సిపిఐ నాయకులు పెద్దయ్య, పెద్దిరాజు, చౌదరి, రమేష్, ఓబుళపతి, పెద్దయ్య, పెద్దన్న, పెద్దకొండయ్య, భాస్కర్‌రెడ్డి, సూరి, దేవరాజు, నాగభూషణం, నారాయణ, బాలకొండయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం కల్లూరు గ్రామంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, బ్యాంకులను అదానీ, అంబానీల కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, మండల అధ్యక్షులు నల్లప్ప, నాగమ్మ, ఓబులేసు, రాముడు, ఇస్మాయిల్, నారాయణరెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : సార్వత్రిక సమ్మె-గ్రామీణ బంద్‌లో భాగంగా శుక్రవారం పట్టణంలో స్థానిక వామపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక వినాయక కూడలిలో సిపిఎం, సిపిఐ, ఎపి రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, పట్టణ మహిళా సమాఖ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, సిఐటియు నాయకులు మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ, సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, సహాయ కార్యదర్శి గురుస్వామి, ఎపి రైతు సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, ఎఐవైఎఫ్ రాష్ట్ర సభ్యులు కొట్రేష్, ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు అభి, అంజి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పార్వతి, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మెలో భాగంగా తాడిపత్రి, గార్లదిన్నె, ఆత్మకూరు, కళ్యాణదుర్గం, పెద్దవడుగూరులో నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు

IN THE COURT OF THE 2 ADDITIONAL CIVIL JUDGE AT BALLARI
O.S. No. 29 of 2023

Between:
G.Kavitha ...Plaintiff
And
G Vinod and 8 others ...Defendants

NOTICE

TO
Defendant No.4:
A.Ramanjineyulu son of A Thimmappa, R/o 23/272, Guntakal, Ananthapur District Andhra Pradesh.

WHEREAS, the above plaintiff has filed the above suit against you and other defendants for seeking partition and other relief in the above case. You are hereby directed to appear before this Honourable Court in person or by a pleader duly instructed on 25-03-2024 at about 11-00 a.m. in the fore-noon before this Honourable court to show cause against the above petition, failing wherein the petition will be heard and determined ex-parte. Given under my hand and seal of the court on this day of 09/02/2024

(By Order of the Court)
G.JAMALUDDIN,
Advocates for the Plaintiff

In the court of the Junior Civil Judge:Gooty
O.S. 35/2023

Between:
Basi Reddy Nagi Reddy S/o Basi Reddy Nagi Reddy, Bheemini Palli (v), Peddavaduguru (M), Ananthapuramu Dist). ...Plaintiff
v/s
K.Thimma Reddy S/o K.Narayana Reddy, Kristapadu (v), Peddavaduguru (M), Ananthapuramu Dist). ...Defendant

SUMMONS TO DEFENDANT

K.Thimma Reddy S/o K.Narayana Reddy, Resident Kristapadu (v),Peddavaduguru (M), Ananthapuramu Dist).

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 04-03-2024వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలపడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B.JAYARAMI REDDY,
ADVOCATE, GOOTY.

చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందాం

'మరువకొమ్మ' అవినీతిపై ప్రజలకు వివరించిన ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుని నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపునిచ్చారు. ముందుగా శుక్రవారం నగరంలోని 13వ డివిజన్ రామస్వామి గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం నగరంలోని మరువకొమ్మ కాలువ నిర్మాణంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ప్రభాకర్‌చౌదరి దృష్టికి తీసుకొచ్చారు. 20 రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదని, చెత్తను తొలగించడం లేదని, అధిక కరెంటు నీటి బిల్లులతో సతమతమవుతున్నామని, మరువవంక మురికి నీటి సమస్యను పరిష్కరించాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. ఎమ్మెల్యేలు రాజ్యాంగేతర శక్తులుగా మారి పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి, ప్రజల్లోకి వెళ్లకుండా, పోలీసులతో అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వచ్చే రెండు నెలల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నగరంలోని ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు సాలార్ బాషా, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళి, డిస్కో బాబు, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, నారాయణస్వామి యాదవ్, రాజారావు, సుధాకర్‌యాదవ్, మారుతీకుమార్‌గౌడ్, గుర్రం నాగభూషణ, బంగి నాగ, సుధాకర్ నాయుడు, మార్కెట్ మహేష్, ముక్తియార్, తెలుగు మహిళలు స్వప్న, విజయ్ శ్రీ రెడ్డి, సంఘ తేజస్విని, కృష్ణవేణి, సరళ, జానకి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ డే



వివిధ వేషధారణల్లో విద్యార్థులు

తాడిపత్రి : పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో స్పోర్ట్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీఎస్పీ గంగయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లా శ్రీ చైతన్య టెక్నో పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ సుప్రసిద్ధ భారతీయ ఆటగాడిగా గొప్ప గొప్ప విజయాలను సాధించాడన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఏమైనా సాధించవచ్చని నిరూపించిన ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. అనంతరం విద్యార్థులు వేషధారణలు, ఆట,పాటలతో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబు, డీన్ అక్బర్‌బాషా, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి నాగరాజు, షబానా, సమీరా, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుత్తి : డివిజన్ పరిధిలోని పామిడి, పెద్దవడుగూరు, గుత్తి మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.శ్రీకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 220 కెవి విద్యుత్ కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

శ్రీగంధం చెట్లు అగ్నికి ఆహుతి

గుత్తి : మండలంలోని రజాపురం గ్రామ పరిధిలో రైతు సాగు చేసిన శ్రీగంధం చెట్లు శుక్రవారం అగ్నికి ఆహుతి అయ్యాయి. గుంతకల్లు పట్టణంలోని హనుమేష్‌నగర్ చెందిన రైతు లక్ష్మీచౌదరి తనకున్న 10.50 ఎకరాల్లో శ్రీగంధం చెట్లు సాగు చేశారు. అయితే ప్రమాదవశాత్తు చెట్లకు నిప్పంటుకుని కాలిపోయాయి. దీంతో రూ.లక్షల్లో నష్టపోయానని ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందించాలని ఉప తహశీల్దార్ లలితకు బాధిత రైతు వినతిపత్రం అందజేశారు.

ఐచర్ వాహనం సీజ్

పుట్లూరు : అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ఐచర్ వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. మండల పరిధిలో ఏ.కొండాపురం క్రాస్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ఐచర్ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వాహనంతోపాటు 1500 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలి

అనంతపురం : జిల్లావ్యాప్తంగా మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలని జాతీయ బహుళార్ధక సంక్షేమ సంఘం ఛైర్మన్ డాక్టర్ కెఎస్ అబ్దుల్ రజాక్ గఫూర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మైనారిటీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ ఎలాంటి ఆదాయం లేని మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికలు ఉన్నాయన్నారు. ఆదాయం లేకపోవడంలో వాటిల్లో మౌలిక వసతులు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బహుళార్ధక సంక్షేమ సంఘం సభ్యులు షబ్బీర్‌అలీ, మల్లికార్జునయాదవ్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు షబ్బీర్, షౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



డిపో గేట్ ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ ఉద్యోగులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం డిపో జెఎసి ఆధ్వర్యంలో శుక్రవారం కూడా ఆర్టీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. డిపో గేట్ ముందు కె.జయప్రకాష్ అధ్యక్షతన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు ఉదయం 5 గంటల నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కడప జోనల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దామోదర్, జాయింట్ సెక్రెటరీ సిద్దేశ్వర్ హాజరై మాట్లాడారు. 12వ వేతన సవరణ, సవరణ ఆలస్య మైతే మధ్యంతర భృతి, బకాయి కరువు భత్యం, డి.ఎ, పిఆర్సి బకాయిలు, 2020 నుంచి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఒపిఎస్, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్, అపరిమిత వైద్య సౌకర్యం, ఖాళీ పోస్టుల భర్తీ, నాణ్యమైన పరికరాలు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ధర్నాలో డిపో కార్యదర్శి తిప్పేస్వామి, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు దూద్‌పీరా, సతీష్‌కుమార్, టిఎస్ఎస్ వలి, హెచ్ఎం రావు, ఈశ్వర్‌రెడ్డి, గోపికృష్ణ, రమేష్, తిరుపాల్, విజయ్‌కుమార్, షబ్బీర్, బి.ఆంజనేయులు, రామాంజి, మధుసూదన్, షేక్షావలి, ఎ.ఆంజనేయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తున్న రాష్ట్రంలోని వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండ సచివాలయం-1 పరిధిలో వరసగా వాలంటీర్లకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కావున మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని, ఆ దిశగా వాలంటీర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లలిత, ఎంపిపి నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ, ఉప సర్పంచి వన్నప్ప, ఎంపిడిఒ అమృత్‌రాజ్, ఇఒఆర్‌డి చంద్రమౌళి, ఇఒ గౌస్, ఎంపిటిసి హొన్నూరుసాబ్, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, సమన్వయకర్త ఓబన్న, జెసిఎస్ ఆసీఫ్, ఓబులేసు, నాయకులు పచ్చి రవి, చిన్న భీమా, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

'రాజధాని ఫైల్స్'పై కోర్టు తీర్పు హర్షణీయం

నార్పల : రాజధాని విధ్వంసంపై చిత్రీకరించిన రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనపై కోర్టు తీర్పు హర్షణీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటిసభ్యులు ఆలం నరసానాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. సినిమాను ప్రదర్శిస్తే వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో ఎలా నాశనం చేశాడు.. రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడనే నిజాలు బయపడతాయని భయపడిన సిఎం జగన్ సినిమా ప్రదర్శనను అడ్డుకునేందుకు యత్నించాడన్నారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో సైకో విధ్వంసాన్ని ప్రజలకు చూపే రాజధాని ఫైల్స్ సినిమా మళ్లీ మొదలవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్‌లకు 12వ పిఆర్‌సి అమలులో జాప్యం చేస్తున్న నేపథ్యంలో 30 శాతం ఐఆర్ తక్షణమే మంజూరు చేయాలని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా జెఏసీ ఛైర్మన్ బి.చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ డి.చంద్రమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్‌లు భోజన విరామం సమయంలో డిఎంహెచ్‌ఒ కార్యాలయం ఎదుట జేబులకు నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్‌ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. 12 పిఆర్‌సి కమిషన్ నియామకానికే పరిమితం చేశారని విమర్శించారు. తక్షణమే భృతి ఇవ్వాలన్నారు. బకాయి పడ్డ డీఏలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జమీలా బేగం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీన్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీలు శోభారాణి, లింగమేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి, శ్రీధర్ బాబు, అక్కులప్ప, శ్రీనివాసులు, ఎంపీ ఎచ్ఈఓ సిఎచ్‌ఓ'స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లక్షన్న, ఎపి మినిస్టీరియల్ సర్వీస్ అసోసియషన్ జిల్లా అధ్యక్షులు మఖ్బూల్ తదితరులు పాల్గొన్నారు.



డిఎంహెచ్‌ఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎన్జీవోలు

శ్రీకృష్ణదేవరాయలుకు నివాళి



శింగనమల, రాయదుర్గం, అనంతపురంలో శ్రీకృష్ణదేవరాయలకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

శింగనమల : శ్రీకృష్ణదేవరాయుల జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ఆత్మా రామస్వామి ఆలయంలో చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే శ్రీకృష్ణదేవరాయుల కాలం ఆదర్శనీయమన్నారు. వజ్ర, వైడూర్యాలను రాశులుగా పోసి వ్యాపారం చేయించి ప్రజలను సొంత బిడ్డల కంటే ఎక్కువగా చూసుకున్న ఘనత రాయలుకే దక్కుతుందన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, తోట ఓబులేసు, మాసూల చంద్ర, నారాయణస్వామి, పెద్దమట్లగొంది నాగేంద్ర, శంకర, మురళి, దత్తసాయి, చంద్ర, రమణ, జయకృష్ణ, వెంకటనారాయణ, నాగార్జున, బాల గంగాధర, తోట రామమోహన్, మనోహర, నాగేంద్ర, రంగ, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : శ్రీకృష్ణదేవరాయుల జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో బలిజ సోదర, సోదరీమణులు రాయలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, చేసి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు పద్మా ఎర్రిస్వామి, గాజుల నరసింహులు, పద్మ గోవిందు, గానిగి ఆంజనేయులు, గాజుల వెంకటేశులు, పద్మా కృష్ణ, గాజుల రాము, పద్మా అనిల్‌కుమార్ బలిజ కుల సోదకులు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడు తూ బలిజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కళ్యాణ మండపం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. అంతకుముందు కోటలోని వెంకటరమణస్వామి ఆలయం నుంచి రాణి సత్రం వద్ద ఉన్న రాయలు విగ్రహం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి విగ్రహానికి అభిషేకం చేశారు. చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి ఊరేగించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కోదండ సత్యనారాయణ, గిరిధర్, శ్రీనివాసులు, కౌన్సిలర్లు బండి అజయ్, శ్రీనివాసులు, నాయకులు వెంకటేశులు, సంపత్ కుమారి, పవన్ కుమార్, మధుసూదన్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అనంతపురం : శ్రీ కృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని నడిమివంక వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలిజసంఘం నాయకులు ఆకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గురుసాయి, శివ, అనిల్, రమేష్, గురశివ, శంకర్ తదితరులు నివాళులు అర్పించారు.

వ్యాపారవేత్తలుగా ఎదగాలి


సదస్సులో మాట్లాడుతున్న చంద్రమౌళి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి వ్యక్తి తన సృజనాత్మకతను ఉపయోగించుకొని వినియోగదారుల అవసరాలు, సమస్యలపై అవగాహన కలిగి కొత్త కొత్త వ్యాపార సరళినికనుగొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ చంద్రమౌళి, కార్యక్రమ మెంటర్ డాక్టర్ జ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌డిజిఎస్ ఎంబీఏ కళాశాలలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ సౌజన్యంతో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ నాగేంద్ర కుమార్ అధ్యక్షతన ఒక్క రోజు మేనేజ్మెంట్, కామర్స్ విద్యార్థులకు యాన్ అవేర్నెస్ వర్క్ షాప్ ఆన్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్స్ రైస్యూర్షిప్' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెంది రాబోయే తరాల వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సదస్సులో కళాశాల ప్రెసిడెంట్ రేవూరు చంద్రమోహన్, సెక్రటరీ బైసాని రాంప్రసాద్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై అవగాహన

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే మా లక్ష్యమని ప్రత్యేక విద్యుత్ అవగాహన సదస్సు చైర్మన్, రిటైర్డ్ జిల్లా జడ్జి వి శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల సబ్ స్టేషన్ లో పట్టణ రూరల్ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు దాదాపు 60 మంది దాకా వినియోగదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై వినియోగదారులకు ఉన్న సమస్యలను తీర్చేందుకే ఈ పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఒ బాలాజీ వెంకటేష్, ఏడిఈ నాగేంద్ర, ఏఏవో రామకృష్ణ, ఏఈలు నాగభూషణ, కొండారెడ్డి, జానకి రామయ్య, కార్యాలయ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.


వైసిపి నాయకులతో మాట్లాడుతున్న వేణురెడ్డి

సిద్ధం సభను విజయవంతం చేద్దాం
వైసిపి నాయకులు వేణురెడ్డి

హిందూపురం : ఈ నెల 18న ఆదివారం రాప్తాడులో జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేద్దాం అని వైసిపి నాయకులు వేణురెడ్డి పిలుపు నిచ్చారు. సభను విజయవంతం చేయాలని కోరుతు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్ జబివుల్లా, కౌన్సిలర్లు, పట్టణ వ్యాప్తంగా ఉన్నా నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణానికి 80 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొంటున్న సిద్ధం సభను విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా ఇటీవల ఎ బ్లాక్ కన్వీనర్‌గా నియమించిన మన్సూర్ ఖాన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాప్తంగా ఉన్నా నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


బత్తలపల్లి : సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గికి బయపరెడ్డి తెలిపారు. ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం. బహిరంగసభకు అధికసఖ్యంలో తరలిరావాలన్నారు. ఈసందర్భంగా సిద్ధం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, సర్పంచులు చల్లా కరుణాకరాయుడు, చెడిపోతుల గోపాల్, ఎంపీటీసీ కోట్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి :ఈనెల 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం మహాసభన విజయవంతం చేయాలని వైసిపి సీనియర్ నాయకుడు పైడేటి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పరిగి మండల కేంద్రంలోని భీర లింగేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ వైసిపి నాయకులను కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయాలని ఉద్దేశంతో తలపెడుతున్న ఈ మహాసభకు మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు.

ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం
మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలోని ప్లానింగ్ కార్యదర్శులు, అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శిలతో అత్యవసర సమావేశాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ప్లానింగ్, అడ్మిన్, రెవెన్యూ కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్